# కాంగ్రెస్ వస్తే అంధకారమే

- కల్లబొల్లి మాటలు నమ్మితే గోసపడుతాం బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి ● వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ● మారుపాక, చంద్రగిరి గ్రామాల్లో ప్రచారం



మారుపాకలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ

వేములవాడ రూరల్, నవంబర్ 12: కాంగ్రెస్ వస్తే తెలంగాణ అంధకారం అవుతుందని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు విమర్శించారు. కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో చాలా వెనుకబడ్డామని, కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నరేండ్లల్లోనే తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. మరింత అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా మళ్లీ కారు గుర్తుకు ఓటేసి అధికారం ఇవ్వాలని కోరారు. సేవ చేయాలనే సంకల్పంతో వచ్చిన తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. వేములవాడ మండలం చంద్రగిరి, మారుపాక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ గోసపడుతామని హెచ్చరించారు. మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలో.. 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. పనిచేసేవారికే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చల్మెడను స్థానికులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, వైస్ ఎంపీపీ ఆర్సీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊరడి రాంరెడ్డి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, సర్పంచులు చెన్నమనేని స్వయంప్రభ, రాసూరి రాజేశం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వనపర్తి దేవరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు సత్తయ్య, భాస్కర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.



మారుపాకలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహిళలు



సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నర్మాలలో నిర్వహించిన ర్యాలీలో కొండూరి రవీందర్‌రావు, నాయకులు

## బీఆర్ఎస్‌నే మళ్లీ గెలిపించుకుందాం

- మరింత అభివృద్ధి చేసుకుందాం
- ప్రగతి చూసి రామన్నకు పట్టంకట్టండి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ప్రచారం

గంభీరావుపేట, నవంబర్ 13: 'బీఆర్ఎస్‌నే మళ్లీ గెలిపించుకుందాం.. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.. తొమ్మిదిన్నర ఏండ్లల్లో జరిగిన ప్రగతిని చూసి సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి రామన్నకు మరోసారి పట్టంకట్టండి'.. అని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండలంలోని దేశాయిపేట, నర్మాల గ్రామాల్లో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. నర్మాలలో గ్రామశాఖ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, మాట్లాడారు. పదేండ్ల కింద వ్యవసాయం చేద్దామంటే అడుగంటిన భూగర్భజలాలు, వచ్చిరాని కరంటు, రాత్రిపూట పొలాల వద్దకు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ చొరవతో సాగునీరు, కరంట్ కష్టాలు దూరం చేశారని తెలిపారు. కష్టాలు మళ్లీ రాకూడదు ఉండాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి మంత్రి కేటీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు, నాయకులు పురం శోభారాణి, బాలలక్ష్మి, కిశోర్, మిద్దె సత్యనారాయణ, ప్రశాంత్, రంజిత్, మధు, స్వామి, నర్సింహులు, శ్రీనివాస్, నవీన్, సత్యం, చంద్రం, దేవరాజు, ఆంజనేయులు, రాములు, హరీశ్, సంజీవ్, నాగరాజు పాల్గొన్నారు.


## బీఆర్ఎస్‌కు అండగా ఉంటాం

- జడ్పీటీసీ గుగులోత్ కళావతి,ఎంపీపీ మాలోత్ బూల
- బీఆర్ఎస్‌కు మద్దతుగా గిరిజనులతో సమావేశం



వీర్నపల్లి మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న గిరిజనులు, నాయకులు

వీర్నపల్లి, నవంబర్ 13: సీఎం కేసీఆర్ పాలనలో గిరిజనులకు రాజ్యాంగ ఫలాలు దక్కాయని, తమ సంక్షేమానికి కృషి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల పేర్కొన్నారు. మండల కేంద్రంలో సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలుపుతూ గిరిజనులు సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ లంబాడీలకు చేసిందేమిలేదన్నారు. తమ జాతిని చిన్న చూపు చూస్తుందని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో ఒక్క గిరిజనుడు ఓటు కూడా కాంగ్రెస్ పార్టీకి వేయవద్దని కోరారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారని, గిరిజనలకు పోడు భూముల పట్టాలు అందించి అండగా ఉన్నారన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించగా, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బంజారా సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, మండలాధ్యక్షుడు భూక్యా గజన్, ఏఎంసీ వైస్ చైర్మన్ భూక్యా తులసీరాం, మహిళా విభాగం అధ్యక్షురాలు గుగులోత్ కళ, సర్పంచులు రవినాయక్, జవహర్, శ్రీనివాస్, జగ్గులాల్, భారతి, లక్ష్మి, నాయకులు శ్రీరానాయక్, సంతోష్, రాజు, సంతోష్, దర్సింగ్, రతిలాల్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నినదిస్తున్న కొండూరి, ఎంపీపీ, జడ్పీటీసీ, నేతలు



ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాల మహానాడు నేతలు

## ప్రధాని దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట, నవంబర్ 13: మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విశ్వరూప మహాసభలో ప్రధాని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా చేశారు. దేశంలో పాలన చేతకాక వర్గీకరణ పేరిట ఐక్యతతో ఉన్న దళితులను విభజిస్తున్నారంటూ ఆరోపిస్తూ, ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, సింగిల్‌విండో డైరెక్టర్ మల్యాల రాజవీర్, నేతలు దోసల ఉపేంద్ర, రాజ్‌కుమార్, దోసల శంకర్, నర్సింహులు, కార్తీక్, రమేశ్, శ్రీనివాస్, బాలరాజు, రామచంద్రం ఉన్నారు.

## పెద్ద సేవపై స్వామివారి విహారం



పురవీధుల గుండా పెద్దసేవపై విహరిస్తున్న స్వామివారు

వేములవాడ టౌన్, నవంబర్ 13: దీపావళి సందర్భంగా రాజన్న ఆలయంలో ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి, శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అందంగా అలంకరించిన పెద్ద సేవపై స్వామివారిని ఉంచి పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. పట్టణ ప్రజలు, భక్తులు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

చందుర్తి, నవంబర్13: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని చందుర్తి సీఐ కిరణ్ కుమార్ కోరారు. సోమవారం లింగంపేట, కట్ట లింగంపేట గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఎన్నికలకు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ ఎస్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.

# రెండు నామినేషన్ల తిరస్కరణ

- స్క్రూటినీ పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ● 15వరకు నామినేషన్ల ఉపసంహరణ




వేములవాడ రిటర్నింగ్ కార్యాలయంలో స్క్రూటినీ పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు జగదీశ్‌సోన్ కర్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ)/ వేములవాడ: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన కార్యక్రమం సోమవారం పూర్తయింది. వేములవాడ నియోజకవర్గ పరిధిలో రెండు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ జగదీశ్ సొన్‌కర్ ఆధ్వర్యంలో సోమవారం నామినేషన్ల పరిశీలన జరిగింది. వేములవాడ అసెంబ్లీ స్థానానికి 22 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 20 మంది నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదన్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థి జేవీ రవీందర్‌రెడ్డి నిర్దేశిత గడువులోపు అఫ్‌డవిట్ దాఖలు చేయలేదని, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి గుగులోత్ రవి పది మంది ప్రతిపాదకులను సమర్పించాల్సి ఉండగా, 9మందితో మాత్రమే సంతకాలు చేయగా నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. కాగా సిరిసిల్ల అసెంబ్లీ స్థానానికి 23మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, అందరి అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగానే ఉన్నట్లు సిరిసిల్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ ఈనెల 15వరకు ఉన్నట్లు అధికారులు చెప్పారు. కాగా, వేములవాడ రిటర్నింగ్ కార్యాలయంలో స్క్రూటినీ విధానాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకుడు డాక్టర్ జగదీశ్‌సొన్‌కర్, ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు వినిత సాహు పరిశీలించారు.

## రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, నవంబర్ 13: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం సోమవారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు స్వామివారి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించి, భక్తిశ్రద్ధలతో కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించారు. క్యూలైన్ల మీదుగా ఆలయంలోనికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. దాదాపు 8వేలకు పైగా దర్శించుకోగా, సుమారు రూ.12లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు. కాగా, స్వామివారిని అసెంబ్లీ హుజూరాబాద్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి యోగేశ్ సుగ్దవో చిట్టె దంపతులు దర్శించుకున్నారు. పర్యవేక్షకుడు తిరుపతిరావు వారికి స్వామివారి ప్రసాదం అందించారు. ఇక్కడ ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, తదితరులు ఉన్నారు.



రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు